# శిష్ట వ్యవహారికం

—వేమూరి, Pleasanton, CA

" అమెరికాలో మరో తెలుగు కాన్ఫరెన్సు జరగబోతోంది. ఈ మాటు ఇది వరల్డ్ తెలుగూస్‌కటు! ఏమనుకుంటున్నారో! ఎరేంజ్‌మెంట్స్ అన్నీ గ్రాండ్‌గా జరిగిపోతున్నాయి. కల్చరల్ ఏక్టివిటీస్‌తో పాటు, ఏజ్ యూజువల్, ఒక సూవనీర్‌ని కూడా రిలీజ్ చేద్దాం అని అనుకుంటున్నాము. దీన్ని మెమోరబుల్ మొమెంటోగా ప్రొడ్యూస్ చెయ్యాలని డిసైడ్ చేశాం."

" మీరు పర్సనల్‌గా టైమ్ తీసుకొని, ఫోన్ చేసి ఇన్‌ఫారం చేసినందుకు చాలా హేపీగా వుంది. థేంక్సండీ."

" అరె! మీరలా థేంక్సు చెప్పేసి ఎస్కేపయిపోదాం అనుకుంటున్నారేమో! నో! నో! మీరు మా సూవనీర్‌కి చిన్న ఎస్సేకానీ, స్కిట్‌కానీ, షార్ట్‌స్టోరీకానీ రాసి పంపాలి."

" ఈ ఏడాది కొంచెం బిజీగా వున్నాను. ఐ మీన్, దిస్ ఇయర్ ఐ యామ్ ఎ లిటిల్ టూ బిజీ. ఈసారికి రెయిన్ చెక్ తీసికొంటాను. నెక్స్ట్‌టైమ్ తప్పకుండా ఏదో ఒకటి రాసిస్తా."

" రాయడం చేతనయినవాళ్ళే ఇలా డక్ అయిపోతూవుంటే ఎలాగండీ. ఇది గాడ్స్ వెడ్డింగ్. మీరంతా పార్టిసిపేట్ చెయ్యక తప్పదు."

" ఓ.కే. ఏదో ట్రై చేస్తేకాని మీరు వూరుకొనేటట్లు లేరు. ఇంగ్లీషులో రాయమంటారా? తెలుగులో రాయమంటారా?"

" అఫ్‌కోర్స్! తెలుగులోనే. ఇది తెలుగు కాన్ఫరెన్సు. అయినా, బిట్వీన్ అస్, మన తెలుగు వాళ్ళు రాసిన ఇంగ్లీషు చదువుతూవుంటే, తెలుగు చదివినట్లుంటుంది. దె థింక్ ఇన్ తెలుగూ ఎండ్ రైట్ ఇన్ ఇంగ్లీష్!"

" ఫైన్! తెలుగులోనే రాస్తాను కానీ, మీ కాన్ఫరెన్సు థీమ్‌కి సూటయే టాపిక్ సెలక్ట్ చేసుకొని....."

" మీకా డిఫికల్టీ ఏమీలేదు. ఇఫ్ యూ డోంట్ మైండ్, మా ఫేవరెట్ టాపిక్స్ కొన్ని వున్నాయి..."

" బై ఆల్ మీన్స్! చెప్పండి."

" ఈ కంట్రీలో తెలుగు కల్చర్ ప్రిజర్వు చెయ్యడం మీద కొంచెం ఘాటుగా మీరు రాస్తే చాల ఎప్రీషియేటు చేస్తాం."

" ఓ.కే. దటీజ్ ఎ పీస్ ఆఫ్ కేక్. కన్సిడర్ ఇట్ డన్."

*************

టెలిఫోన్ హేంగప్ చేసి, ఎల్లో పేడూ, పెన్సిలూ తీసికొని, సోఫాలో చతికిల పడి, అవుట్‌లైన్ ఒకటి ఛాకౌట్ చెయ్యడం మొదలుపెట్టేను.

నార్మల్‌గా, ప్రెషర్ లేనప్పుడు, వందలకొద్దీ అయిడియాస్ వస్తాయి. తీరా ఏదో రాద్దామని కూర్చునేసరికి, వెధవ మైండు బ్లేంక్‌గా తయారవుతుంది. టేబ్యులా రసా – బ్లేంక్ స్లేట్!

మా వూళ్ళో కల్చరల్ ఎసోషియేషన్‌లో మా వారు బిగ్ వీల్! ప్రజల పల్సు బీట్‌ని పసిగట్టెయ్యకలనని అంటూవుంటారు. లాసేంజిలిసిలో జరిగిన కాన్ఫరెన్సు టైములో రిలీజ్ చేసిన సూవనీర్‌కి ఈయనే ఎడిటర్‌గిరీ వెలగబెట్టేరు. ఎక్స్‌పీరి–యన్సుడ్ హేండ్! ఇన్సైడ్ ట్రేక్ తెలుసున్న మనిషి. అందుకని ఆయన సజ్జషన్ అడిగేను.

" కల్చర్ చాలా బ్రాడ్ టాపిక్. ఇన్ డెప్త్ ట్రీట్‌మెంటుకి చాల టైమ్ పడుతుంది. ఒక్క లాంగ్వేజి మీద ఫోకస్ చేసి, ఈ అమెరికాలో తెలుగుని ప్రిజర్వు చెయ్యడం గురించి రకరకాల ఏంగిల్స్‌లో ట్రీట్ చెయ్యి. చాల పాపులర్ టాపిక్. యూస్‌ఫుల్ కూడాను" అని ఆయనకి తోచిన సలహా ఇచ్చేరు.

నాకంటే పెద్దవారు. ఎక్స్‌పీరియన్సుతో చెబుతున్నారు. అందుకని, అవస్తపడి ఫస్టు డ్రాఫ్టు రాసి రివ్యూ చెయ్యమని మా శ్రీవారికి చూపించేను.

నేను రాసిన రైటప్‌ని హాఫ్‌వే చదివి, "ఏం బాగులేదు. రివైజు చేసి, మళ్లీ రీరైటు చేస్తేగాని దీనికి రూపు, రేఖ రావు" అని కాగితాలు పక్కన పడేశారు.

" మీ అబ్జక్షన్ ఏమిటో కొంచెం డీటైల్డ్‌గా చెబితే ఫిక్స్ చేస్తాను " అన్నాను.

" ఓపెనింగే బ్లాసేగా వుంటే ఎలా? అయినా తెలుగు లాంగ్వేజి ఇన్‌స్ట్రక్షన్‌కి సండే స్కూల్సు, విడియో టేపులూ ఏమిటి? నీకేమయినా స్క్రూ లూజయిందా? ఇంటి దగ్గర తల్లులు తెలుగు మాట్లాడుతూ వుంటే పిల్లలకి అదే, ఆటోమేటిక్‌గా, వచ్చేస్తుంది. ఇండియాలో విడియో టేపులు పెట్టే నేర్పుతున్నామేమిటి?"

" అందుకోసమే మీతో ఏదీ డిస్కస్ చెయ్యకూడదు. ఛాన్సు దొరికితే చాలు, నేగ్, నేగ్, నేగ్! పిల్లలకి ఫాదర్సు తెలుగు టీచ్ చెయ్యకూడదని ఏదైనా రూలుందా?"

" టాపిక్ మార్చేస్తున్నావ్. రివ్యూయర్‌గా నా ఒపీనియన్ అడిగేవు కనుక చెప్పేను. అది సరేకాని, రూల్సు మీద ఇష్యూ రెయిజ్ చేశావు గనుక చెబుతున్నాను. తెలుగుని మాతృభాష అన్నారు. అంటే, మదర్ టంగ్! ఫాదర్ టంగ్ అని ఎవరయినా అని వుంటే రెస్పాన్సిబిలిటీ తీసికొని వుండేవాడిని. అమెరికాలో మన పిల్లలకి తెలుగు రాకపోవడానికి కారణం మదర్స్ ఏటిట్యూడే!" అని ఒక విసురు విసిరి, చిప్సు బేగూ, బీరు బాటిలూ పట్టుకొని టీవీ మీద ఫుట్‌బాల్ గేమ్ చూడ్డానికి వెళ్ళిపోయారు.

ఇదీ వరస. అందరి హస్బెండ్సూ వారి వారి వైవ్స్‌తో ఎంతో సపోర్టివ్‌గా వుంటారు. నా లక్కు ఇలా ఏడిసింది. ఈయన గారి ఏటిట్యూడ్ ప్రోబ్లమ్‌తో ఇంట్లో ఎప్పుడూ టెన్షనే! అయినా, నాది డిమెంటెడ్ బ్రెయిన్ కాకపోతే ఈయన ఒపీనియన్ అడగడమేమిటి?

*************

చాల రోజులు గడిచిపోయాయి. డెడ్‌లైన్ దగ్గరకొచ్చేస్తున్నాది. ఇచ్చిన ప్రోమిస్ ఫుల్‌ఫిల్ చెయ్యకపోతే పొలైట్‌గా వుండదని, ఏవో నాలుగు పేజీలు గొలికి, ఎవ్వరికీ చూపించకుండా పోస్టులో పడేశాను. తర్వాత దాని గొడవే మరచిపోయాను.

*************

కొన్నాళ్ళు పోయిన తర్వాత నేను రాసిన ఆర్టికిలూ, దానికి జతపరచి రివ్యూ–యర్ కామెంట్సూ, రివైజ్ చేసి పంపగలరా అన్న రిక్వెస్టూ వచ్చేయి టపాలో. ఏ ఆర్టికిల్‌ని రిజెక్టు చేస్తే ఏ కేస్టు వాళ్ళకి కోపం వస్తుందోనని, సూవనీర్‌కి సబ్‌మిట్ అయిన వాటినన్నిటిని డబుల్ బ్లైండు రివ్యూ చేయించేరట. నా ఆర్టికిల్ మీద వచ్చిన కామెంట్సు నా బెనిఫిట్ కోసం పంపించేరుట. చదవడం మొదలుపెట్టేను.

"ఇది యారి కర్దమౌద్దని ఇల్రాస్తివి? మరీ బాస ఇంత శిట్ల యవ్వారికంగుం–టెట్ల?.."

నా కళ్ళు గిర్రున తిరిగి పోయాయి. తెలిసో, తెలియకో అడిగిన వాళ్ళు అడిగితే అడిగేరు. రాస్తానని ఒప్పగుందికి నా బుద్ధి సుక్కురారం సంతకెళ్ళిందా?????

*************

### ఎందుకూ?

"ఏం బాలయ్యా, మళ్లీ ఎన్నికలు వచ్చాయి. ఈసారి పోటీ చేయవా?"

"ఎందుకు మామా? మొన్న మొదటిసారి గెల్చాను. ఢిల్లీలోని నాలుగు రోడ్లూ చూడకుండానే గెంటేశారు. ఈసారి గెలిచినా, మళ్లీ ఏ పార్టీకి మెజారిటీ లేదనీ, ఢిల్లీ వరకైనా వస్తారో, లేదో అని అనుమానం"

### ఒకేసారి...

"ఈసారి ఎలక్షన్లకు ఇన్ని పోస్టర్లు అచ్చువేయిస్తున్నారెందుకు?"

"ఏ పార్టీకి మెజార్టీ రాకపోతే ఆరు నెలల తర్వాత మళ్లీ ఎన్నికలు రావ[illegible]సు గదా. మాటి మాటికి అచ్చు వేయించడ మెందుకని ఒకేసారి వేయించేస్తున్నాను".

—వి.వి.సీతారావ్.